## బి.ఏ., బి.కాం., బి,యస్.సి. డిగ్రీ మొదటి సంవత్సరం

## ద్వితీయ భాష - తెలుగు - పాఠ్య ప్రణాళిక - 2015-2016 నుండి అమలులోకి వస్తుంది

## సెమిస్టర్-I

---

**ప్రాచీన కవిత్వం**

**I** **నన్నయ** - గంగాశంతనుల కథ
ఆంధ్ర మహాభారతం - ఆదిపర్వం - నాల్గవ ఆశ్వాసం (120-165)
"నరవరుడగు శంతనునకు" నుండి "దివ్య భూషణాలంకృత" వరకు

**II** **తిక్కన** - మూషిక మార్జాల వృత్తాంతం
ఆంధ్రమహాభారతం-శాంతిపర్వం - మూడవ ఆశ్వాసం (202-242)
"అడవిలో నొకమఱ్ఱి...." నుండి "సౌఖ్యమున్ బొందెన్" వరకు

**III** **ఆధునిక కవిత్వం**

(అ) గరిమెళ్ళ సత్యనారాయణ - మాకొద్దీ తెల్లదొరతనము
(ఆ) శ్రీశ్రీ - దేశచరిత్రలు

**IV** **కథానికలు**

(అ) పాలగుమ్మి పద్మరాజు - గాలివాన
(ఆ) కొలకలూరి ఇనాక్ - ఆకలి

**V** **వ్యాకరణం**

(అ) సంధులు - సవర్ణదీర్ఘ, గుణ, వృద్ధి, యణాదేశ,
త్రిక, గ.స.డ.దవాదేశ, రుగాగమ, టుగాగమ, ఆమ్రేడిత,
అత్వ, ఇత్వ, ఉత్వ

(ఆ) సమాసాలు - తత్పురుష, కర్మధారయ, ద్వంద్వ, ద్విగు, బహువ్రీహి మొదలైనవి

(ఇ) అక్షర దోషాలు- దోషాలు సరిదిద్ది సాధు రూపాలు రాయాలి

మాదిరి ప్రశ్నాపత్రం

బి.ఏ., బి.కాం., బి,యస్.సి. డిగ్రీ మొదటి సంవత్సరం

జనరల్ తెలుగు–I

సెమిస్టర్–I

**సమయం: 3గం॥** **మార్కులు:75**

## పార్ట్–ఎ

**ఈ క్రింది వానిలో ఐదింటికి సమాధానాలు రాయండి** **5x5=25మా**

1. వశిష్ఠుడు అష్టవసువులను శపించిన విధానాన్ని తెలపండి
2. మూషిక మార్జాల వృత్తాంతంలో శుక్రనీతిని తెలపండి
3. ఈ క్రింది వాటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి

   (అ) నీతోడి సంగతి నాకు నింతియ

   (ఆ) కృతఘ్నుతకు నెలవగుటొప్పునే?
4. ఈ క్రింది వాటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి

   (అ) చూడియావులమంద సురిగి ఇంటికి రాదు

   (ఆ) దాచేస్తే దాగని సత్యం
5. "ఆకలి" కథలో చిన్ని కుటుంబ పరిస్థితులను వివరించండి.
6. "గాలివాన" కథలో ముష్టిమనిషి పాత్ర
7. ఏవైనా రెండు ఆగమసంధులను లక్ష్యలక్షణాలతో సోదాహరణంగా వివరించండి.
8. ఈ క్రింది పదాలను సరిదిద్ది సాధురూపాలను రాయండి

   (అ) శ్రీనివాశుడు (ఆ) ఎలక (ఇ) సంతనుడు (ఈ) మ్రుగము (ఉ) మిత్రులు

## పార్ట్–బి

**ఈ క్రింది పద్యానికి ప్రతిపదార్థ, తాత్పర్యాలను తెలిపి వ్యాకరణాంశాలు తెలపండి** **10మా**

1. (అ) తనకాజ్ఞావశవర్తులై మహి సమస్త క్షత్రవంశేశులె
   ల్లను భక్తింబని సేయుచుండగ విశాలంబైన సత్కీర్తిది
   గ్వనితా మౌక్తిక దామలీల వెలుగన్ వారాశి పర్యంత భూ
   జనరక్షాపరుడయ్యె శంతనుడు రాజద్రాజ ధర్మస్థితిన్

   (లేదా)

   (ఆ) అరియెడ మిత్రభావ మొకయప్పుడు కార్యము పొంటె గల్గిన
   న్వైరవున్ బాము బట్టునెడ నిక్కమునమ్మక దానివాతికిం
   గరము దొలంగ జేయు నరు కర్జమువట్టి చరించుటొప్పదే
   పొరుగున నుండి నీకు హితముందగ జేసెద నెప్డు పంచినన్

2. ఈ క్రింది వానిలో ఒకదానికి సమాధానాలు రాయండి **10మా**

(అ) గంగాశంతనుల కథ ఆధారంగా గంగాదేవి వ్యక్తిత్వాన్ని తెలపండి

(లేదా)

(ఆ) పలితుడు రోమశుల మధ్య జరిగిన సంవాదాన్ని గూర్చి రాయండి

3. "మాకొద్దీ తెల్ల దొరతనం"లో కనిపించే గరిమెళ్ళ వారి దేశభక్తిని వివరించండి **10మా**

(లేదా)

శ్రీశ్రీ 'దేశచరిత్రలు' లో శ్రామికజన జీవిత చిత్రణని వివరించండి

4. "ఆకలి" కథలోని చిన్ని జీవితాన్ని విశ్లేషించండి **10మా**

(లేదా)

"గాలివాన"లో రావుగారిలో వచ్చిన మార్పులను తెలపండి

5. నాల్గు కర్మధారయ సమాసాలను సోదాహరణంగా వివరించండి **10మా**

(లేదా)

నాల్గు ఆదేశ సంధులను లక్ష్య లక్షణాలతో వివరించండి

**బి.ఏ., బి.కాం., బి,యస్.సి. డిగ్రీ మొదటి సంవత్సరం**

**ద్వితీయ భాష - తెలుగు - పాఠ్య ప్రణాళిక - 2015-2016 నుండి అమలులోకి వస్తుంది**

**సెమిస్టర్-II**

---

**ప్రాచీన కవిత్వం**

**I** **అల్లసాని పెద్దన-** హంసీచక్రవాక సంవాదం

మనుచరిత్రము - ఆరవ ఆశ్వాసం (62-88)

"గంగాతరంగిణి" నుండి "జంభారి భిదుర సంరంభంబున్" వరకు

**II** **చేమకూర వెంకటకవి-**సుభద్రా పరిణయం

విజయవిలాసం - 3 ఆశ్వాసం - (93-139)

"తనయుని పెండ్లికేగ వలె ధాత్రికి" నుండి "దేరెక్కి దంపతులరుగ" వరకు

**III** **ఆధునిక కవిత్వం**

(అ) జాషువా - ముసాఫరులు

(ఆ) పుట్టపర్తి నారాయణాచార్యులు - మేఘదూతము

**IV** **కథానికలు**

(అ) కేతు విశ్వనాథ రెడ్డి - నమ్ముకున్న నేల

(ఆ) శీలాసుభద్రాదేవి - మార్పు వెనుక మనిషి

**V** **వ్యాకరణం**

డా।। వి.ఆర్.రాసాని - "ముద్ర"

**మాదిరి ప్రశ్నాపత్రం**

**బి.ఏ., బి.కాం., బి,యస్.సి. డిగ్రీ మొదటి సంవత్సరం**

**జనరల్ తెలుగు–II**

**సెమిస్టర్–II**

**సమయం: 3గం॥** **మార్కులు:75**

---

**పార్ట్–ఎ**

**ఈ క్రింది వానిలో ఐదింటికి సమాధానాలు రాయండి** **5x5=25మా**

1. హంసీ చక్రవాక సంవాదంలో హరిణ వృత్తాంతం
2. 'సుభద్రా పరిణయం' పాఠ్యాంశంలోని జాతీయాలను వివరించండి
3. ఈ క్రింది వాటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి

   (అ) వీనికి లేదిహింబునుం బరమును

   (ఆ) రమణీమణి ముఖము దెఱచిరా జనవలెనే
4. ఈ క్రింది వాటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి

   (అ) భస్మమైనారు నామరూపములు లేక

   (ఆ) పుల్లరికి జరిగెనట పోరు
5. 'నమ్ముకున్ననేల' ఆధారంగా గ్రామాలలోని రైతుల జీవన స్థితిగతులు వివరించండి
6. 'మార్పు వెనుక మనిషి' కథలోని పల్లె వాతావారణాన్ని విశదీకరించండి
7. 'ముద్ర' నవలలోని కోటమ్మపాత్ర చిత్రణ
8. 'ముద్ర' నవలలో ముసలయ్య దౌష్ట్యాలను చిత్రించండి

**పార్ట్–బి**

**ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థ తాత్పర్యాలు, వ్యాకరణాంశాలు తెలపండి** **10మా**

1. (అ) అరవిందాక్షులు దానునిట్లభిమత వ్యాపారముల్ సల్పుచున్
ధరణీశుండొకచోటఁ గాంచె లఘుశీత స్వచ్ఛ వా పూరమున్
వరకీర వ్రజ చంచు పాటిత తట వ్యాకీర్ణ మందార కే
సర మా కంద వినిస్సర త్ఫలర సాసారంబు గాసారమున్

(లేదా)

(ఆ) కలరొకొ యెవ్వరైన నవ్వుఁ గాదని యద్దము వల్కువారలీ
యిల?మణి దానెఱుంగనటు లెంతటి మాయలకాఁడు
తిలకము ధారవోయ వసుదేవునిఁ గట్టడసేసి, వేయి క
న్నులు గల వేలుపుం బలెఁ గనుంగొ చుండె మురారి చెంగటన్

2. స్వరోచికి వైరాగ్యము కల్గిన తీరు రాయండి **10మా**

(లేదా)

'సుభద్రా పరిణయం'లో ఆచరించిన తెలుగువారి సంస్కృతీ సాంప్రదాయాలను తెలపండి

3. 'ముసాఫరు'లలో భారతదేశంలోని మంచి చెడ్డలను జాషువా దర్శించిన విధానం తెలపండి **10మా**

(లేదా)

'మేఘదూతం'లో వర్ణింపబడిన ప్రసిద్ధ ప్రదేశాల గొప్పతనాన్ని తెలపండి

4. 'నమ్ముకున్న నేల' కథాంశాన్ని రాయండి **10మా**

(లేదా)

'మార్పు వెనుక మనిషి' కథలో శ్రీలక్ష్మిలో వచ్చిన మార్పుని వివరించండి

5. 'ముద్ర' నవలలో చిత్రితమైన సామాజిక పరిస్థితుల్ని వివరించండి **10మా**

(లేదా)

'ముద్ర' నవలలోని ప్రధాన పాత్రల్ని గురించి రాయండి

## బి.ఏ., బి.కాం., బి.యస్.సి. డిగ్రీ రెండవ సంవత్సరం
## ద్వితీయ భాష - తెలుగు - పాఠ్య ప్రణాళిక
## మూడవ సెమిస్టర్ (2015-2016 నుండి అమలులోకి వస్తుంది)

**ప్రాచీన కవిత్వం :**

I పోతన - వామనావతారం
ఆంధ్ర మహాభారతం - ఎనిమిదవ స్కంధం (582-621)
"కులమున్ రాజ్యము" నుండి "రవిబింబుపమింప" వరకు

II కొఱవిగోపరాజు - శాలివాహన విజయం
సింహాసన ద్వాత్రింశిక - ఒకటవ ఆశ్వాసం (115-165)
"సజ్జిత దానధర్మ" నుండి "ఇట్లు విక్రమార్కుడీల్గిన" వరకు

**ఆధునిక కవిత్వం :**

III అ) కుసుమ ధర్మన్న - హరిజన శతకము (1-20)
"శ్రీహరినుత నీదు" నుండి "నీకులంబువారు" వరకు
ఆ) పింగళి, కాటూరి - సౌందర నందము నుండి ధర్మసంవాదము ("అల్లననిల్చి" నుండి "అసదృశమ్మగు" వరకు)
ఇ) శ్రీరాయప్రోలు సుబ్బారావు - సంక్రాంతి సంబరము (మిశ్రమంజరిలోంచి) "అయిదులక్షల అరవదేడులు" నుండి "మంగళము సంక్రాంతి సామికి".

IV **గద్యభాగం (వ్యాససంపుటి) :**

అ) ఆచార్య గుజ్జర్లమూడి కృపచారి - వ్యక్తిత్వ వికాసం
ఆ) ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి - తెలుగుభాష

V **వ్యాకరణము :**

అ) ఛందస్సు - ఉత్పలమాల, చంపకమాల, శార్దూలము, మత్తేభము, కందము, తేటగీతి, ఆటవెలది.
ఆ) అలంకారాలు - ఉపమ, రూపక, ఉత్ప్రేక్ష, స్వభావోక్తి, అతిశయోక్తి, అర్థాంతరన్యాసం, దృష్టాంతము

- - - - -

## బి.ఏ., బి.కాం., బి.యస్.సి. డిగ్రీ రెండవ సంవత్సరం
## ద్వితీయ భాష - తెలుగు - పాఠ్య ప్రణాళిక
## నాల్గవ సెమిస్టర్ (2015-2016 నుండి అమలులోకి వస్తుంది)

**ప్రాచీన కవిత్వం :**

I రఘునాథనాయకుడు - గ్రీష్మరుతువు- బోయపల్లి
వాల్మీకి చరిత్ర - రెండవ ఆశ్వాసం (70-100)
"కాకోలకంఠ" నుండి "అనిన నమ్మోను" వరకు

**ఆధునిక కవిత్వం :**

II అ) విశ్వనాథ సత్యనారాయణ - వే( గిక్షేత్రము (ఆంధ్రప్రశస్తి కావ్యములోనిది)
"ఏ రాజుపంచెనో యిచట" నుండి "ఇది వినిపింతునంచు మదినెంచెద"

ఆ) జంధ్యాల పాపయ్య శాస్త్రి - మాతృ సందేశము "విజయశ్రీ" అను కావ్యములోనిది
"నలుగురు సోదరులొక్కటై" నుండి "అందేకాంత రహస్సభాంతరమునన్" వరకు

ఇ) డా॥ అందెశ్రీ - మనిషి

**గద్యభాగం :**

III **సాలోచన - వ్యాససంపుటి :**

అ) ఆచార్య యస్.జి.డి.చంద్రశేఖర్ - మాధ్యమాలకు రాయడం

ఆ) డా॥ పి.వి.సుబ్బారాలు - అభివ్యక్తి నైపుణ్యాలు (కమ్యూనికేషన్ స్కిల్స్)

IV **ఉపవాచకం (నాటకం) :**

శ్రీకాళ్ళకూరి నారాయణరావు - వరవిక్రయము

V **సామాన్య వ్యాసాలు :**

సమకాలీన సాంస్కృతిక, వైజ్ఞానిక, సామాజిక అంశాలు.

- - - - -

## మాదిరి ప్రశ్నాపత్రం

## బి.ఎ., బి.కాం., బి.యస్.సి., డిగ్రీ మొదటి సంవత్సరం

## జనరల్ తెలుగు - పేపరు-II

**సమయం :** **సెమిస్టర్ - III** **మార్కులు : 75**

---

### పార్ట్ - ఎ

**ఈ క్రింది వానిలో నైదింటికి సమాధానములు వ్రాయుము** *5 x 5 = 25 M*

1. శుక్రాచార్యునితో బలిచక్రవర్తి ప్రసంగం.
2. మీ పాఠ్యభాగం ఆధారముగా బేతాళుని గూర్చి వ్రాయండి.
3. ఈ క్రింది వాటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి.
   (అ) “మాట( దిరుగలేరు మానధనులు”
   (ఆ) సాహసాంబు సేయు సాహసాంక !
4. క్రింది వాటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి.
   (అ) ఉన్మాదముగాక ప్రేమయగునా ?
   (ఆ) జతలు పాయవు పక్షులున్
5. “వ్యక్తిత్వం అంటే ఏమిటి ?”
6. గౌతముడు నందునితో “ఇదే బౌద్ధజాతికి పరమార్థం” అన్నాడు, ఏమిటది ?
7. శ్రీరాయప్రోలు సుబ్బారావు వర్ణించిన “సంక్రాంతి సంబరము”ను వ్రాయుము ?
8. తెలుగుభాష ప్రాచీనతను తెలుపుము

### పార్ట్ - బి

**ఈ క్రింది పద్యమునకు అర్థతాత్పర్యములను, ఛందోకార్యములను వ్రాయండి** *10 M*

1. “నిరయంబైన నిబంధమైన ధరణీ నిర్మూలనంబైనదు
   ర్మరణంబైన గులాంతమైన నిజమున్ రానిమ్ముకానిమ్ముపో
   హరు( డైనన్ హరియైన నీరజభవుండ భ్యాగతుండైన నౌ
   దిరుగన్నేరదు నాదు జిహ్వవినుమా ధీవర్య ! వే యేటికిన్”

   (లేదా)

   బలిచక్రవర్తిని దానవీరునిగా చిత్రించిన విధమును వ్రాయండి

2. **ఈ క్రింది పద్యమునకు అర్థతాత్పర్యములను, ఛందోకార్యములను వ్రాయండి** *10 M*

1. అర్కునిమూర్తి సర్వకళలందు బ్రవీణుడు సంగరస్థలిం
   గర్కశరాజలోకలయకాలుడు, దానవినోదిపాపసం
   పర్కవిదూరుడార్త పరిపాలన శీలన శాలివిక్రమో
   దర్కుడు విక్రమార్కుడిట కాతని బిల్వగబంపు నావుడున్

   (లేదా)

   “శాలివాహన విజయము” ఆధారంగా విక్రమార్కుని గుణశీలములు

3. నంద గౌతమబుద్ధ ధర్మసంవాదాన్ని వివరించండి *10 M*

(లేదా)

కుసుమ ధర్మన్న తెలిపిన కృత కలియుగ లక్షణాల తారతమ్యును వివరించండి.

4. మాతృభాష పరిరక్షణకు తెలుగువారు చేయవలసిన కృషి ఎట్టిది *10 M*

(లేదా)

వ్యక్తిత్వ వికాసమును గూర్చి తెలపండి

5. ఈ క్రింది వాటికి ఛందోకార్యములు వ్రాయండి *10 M*

అ) కారే రాజులు రాజ్యముల్ గలుగవే గర్వోన్నతింబొందరే

ఆ) తేటగీతి

(లేదా)

ఈ క్రింది వాటికి అలంకార కార్యములను వ్రాయండి.

అ) పాలుతీసిన పొదుగు లట్టుల
వాలబడె సంక్రాంతి మబ్బులు

ఆ) స్వభావోక్తి అలంకారం

– – – – – –

# మాదిరి ప్రశ్నాపత్రం
## బి.ఎ., బి.కాం., బి.యస్.సి., డిగ్రీ మొదటి సంవత్సరం
## జనరల్ తెలుగు - పేపరు-II

**సమయం :** | **సెమిస్టర్ - IV** | **మార్కులు : 75**

---

### పార్ట్ - ఎ

**ఈ క్రింది వానిలో నైదింటికి సమాధానములు వ్రాయుము** *5 x 5 = 25 M*

1. సప్తర్షులు చూచిన బోయపల్లె వర్ణణము
2. వేంగీ క్షేత్ర రాజ్యములో పిల్లలు ఆడుకునే ఆటలులోని వీరత్వపు శిక్షణను చిత్రించండి.
3. ఈ క్రింది వాటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి.
   (అ) తనదు పంద్రెండు మూర్తుల నెనసినట్లు.
   (ఆ) పలుచుట్టల మీద నూతికి పారన్ వైతున్.
4. క్రింది వాటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి.
   (అ) బొడ్డుకోయని కూనకే పోయుదురట
   (ఆ) కౌగిలే స్వర్గమని కలలుగంటున్నాడు.
5. "మనిషిని" గూర్చి డా॥ అందెశ్రీ వెలిబుచ్చిన అభిప్రాయాలు.
6. టెలివిజన్ మాధ్యమ రచయితలు అనుసరించవలసిన జాగ్రత్తలు ?
7. "నాంది" లక్షణములను తెలిపి మీ నాటకముతో సమన్వయించండి.
8. సింగరాజు లింగరాజు పాత్ర వ్రాయండి.

### పార్ట్ - బి

**ఈ క్రింది పద్యమునకు అర్థతాత్పర్యములను, ఛందోకార్యములను వ్రాయండి** *10 M*

1. అబ్బలు వేసవిన్ ఘన గుహాంతర సీమల రేవగళ్లు మైఁ
   బ్రబ్బెడు నుబ్బ నుబ్బఅగుఁ బాటిలు దప్పి మొగంబు లెండగా
   బెబ్బులు లొక్కపెట్ట నతిభీకర భాంకృతు లాచరించెనా
   గుబ్బగఁ గొండలెండ వడఁ గొంకుచుఁ గూతలు వెట్టెనోయనన్

   (లేదా)

   రఘునాథ నాయకుడు గ్రీష్మఋతువును వర్ణించిన విధము
2. "వేంగీ క్షేత్రము"లో కవి వర్ణించిన పూర్వాంధ్ర వైభవాన్ని తెలపండి. *10 M*

   (లేదా)

   "మాతృసందేశం" ధ్వనికవిత్వము అన్న అభిప్రాయమును పరిశీలించండి.
3. పత్రికా రచనలో ఫీచర్లు, సంపాదకీయాలను రాసే విధానం ఎట్టిది. *10 M*

   (లేదా)

   అభివ్యక్తి నైపుణ్యాలను వివరించండి.
4. "యువతుల ధైర్యసాహసధీశక్తికి ప్రతీక-కమల" వివరించుము *10 M*

   (లేదా)

   "వరవిక్రయము" నాటక నామసార్థక్యమును తెలుపుము.
5. స్వచ్ఛభారత్ కార్యక్రమము తెలుపండి. *10 M*

   (లేదా)

   నవసమాజనిర్మాణంలో స్త్రీ పాత్ర.

- - - - - -